


# ఓ అధికారి కథ

— చిత్ర

**భూషణం జీవితంలో చాలా కష్టపడి పైకి వచ్చిన వాడు. గుమాస్తాగా చేరి అంచెలంచెలుగా అధికారపు మెట్లు ఎక్కి వచ్చినవాడు.**

ఈ రోజిలాగ అద్దాల తలుపుల మధ్య అందరికీ భిన్నంగా - కేబిన్‌లో కూచున్నాడూ అంటే, దాని వెనక సంవత్సరాల శ్రమ వుంది. ఈ అధికారం వెనక ఏళ్ళ తరబడీ చేసిన చాకిరీ వుంది. నిజాయితీగా బతికానన్న తృప్తి కూడా వుంది.

సీట్లో కూచున్న అతనిలో ఏదో చెయ్యాలన్న తపన వుంది. ఆ అధికారం వెనక ఆరాటమూ వుంది.

ఆ రోజూ మామూలుగానే వొచ్చి తన స్ప్రింగు చైర్లో కూలబడి గిర్రున తిరగేడు భూషణం. ఒక్కసారిగా ఎందుకో, తను సీట్లోకి రావడానికి జరిగిన రాజకీయం గుర్తుకొచ్చింది. తన కంటె జూనియర్లెందరో తనకంటె ముందు మేనేజర్లయిపోయి ఇప్పుడింకా పైకెళ్ళి పోయిన విషయం గుర్తుకొచ్చింది.

తనెప్పుడూ డ్యూటీయే దైవంగా బతికేడు. పనే పరమార్థంగా బతికేడు. గడియారం చూసి పని చేయడం, పై వాళ్ళకి కాకాలు పట్టడం అలవాటు లేకుండానే బతికేడు. అయినా తనకి ప్రమోషనివ్వడానికి పై వాళ్ళెందుకో ఇష్టపడలేదు.

బాగా ముదిరిపోయేక ఇంక సీనియారిటీని కాదన లేని పరిస్థితుల్లో ఈ సీట్లో కొచ్చిపడ్డాడు.

జీతం కోసం కాకపోయినా ఈ సీట్లో ఒక అధికారం వుటుంది. ఒక హోదా వుంటుంది. ఏదన్నా చెయ్యడానికి ఒక అవకాశం వుంది. అందుకే అతనంత తాపత్రయపడింది.

“సార్” అనే పిలుపుకి ఈ లోకంలోకొచ్చి పడ్డాడు.

“ఆ. ఆ ఏం కావాలయ్యా?”

“నా లోన్ అప్లికేషను మీ బ్యాంకుకి వచ్చింది సార్. ఈ రోజు రమ్మని ఉత్తరం వొచ్చింది.”

“అవునవును. ఈ రోజు లోన్లకి ఇంటర్వ్యూలు కదూ! ఏదో గవర్నమెంటు స్కీము. అప్లికేషన్లన్నీ చూసి ఇవ్వాలి. మొన్నే పైనుంచి ఉత్తరం వచ్చింది.

# TOURIST SERVICES IN NORTH INDIA

మా స్వంత డీలక్స్ / సూపర్ డీలక్స్ **(Video)** బస్సులు ఉత్తర భారతదేశ మందలి ముఖ్యమైన చారిత్రాత్మక ప్రాంతములు మరియు పుణ్యక్షేత్రములకు నిర్ణీత రోజులలో ఢిల్లీ నుండి బయలుదేరును.

ఢిల్లీ - 1 రోజు - రూ. 25, హరిద్వార్ - రిషికేశ్ - 1 రోజు రూ. 120, ఆగ్రా - మధుర - 1 రోజు - రూ. 120, ముసూరి - డెహ్రాడూన్ - హరిద్వార్ - రిషికేశ్ - 2 రోజులు - రూ. 250, జైపూర్ - 1 రోజు - రూ. 170, బద్రీనాథ్ - కేదార్‌నాథ్ - 7 రోజులు - రూ. 750, యమునోత్రి - గంగోత్రి - కేదార్‌నాథ్- బదరీనాథ్ - 12 రోజులు - రూ. 1400, సిమ్లా - కులు - మనాలి - రోతాంగ్‌పాస్ - మణికరన్ - కుఫ్రీ - చండీగర్ - పింజోర్ గార్డెన్స్ - 7 రోజులు - రూ. 900.

**Available 27, 35, 50 Seater Super Delux Video Coaches on contract at concessional rates for groups. Our receipts are approved for LFC/ LTC (Government employees) in collaboration with ITDC.**

**ACCOMMODATION & MEALS**

అధునాతన సౌకర్యములతో తెలుగువారిచే ప్రప్రథమముగా నడుపబడుచున్న భోజన ఫలహారశాల మరియు విశ్రాంతి గృహమైన **హోటల్ సదరన్** (మా అనుబంధ సంస్థ)లో మీరు ఢిల్లీలో వున్నప్పుడు బస చేయవచ్చును.

65 rooms with bath and toilets attached. Halls for groups, colour T.V. and lift with Moderate Tariff.

వివరములకు:

**HOTEL SOUTHERN & SOUTHERN TRAVELS**
**(Regd)**
**(Winner of Transworld Gold Medal)**
(ఢిల్లీలోని తెలుగువారి ఏకైక-వాణిజ్య సంస్థ)

Arya Samaj Road, Karolbagh
**NEW DELHI - 110 005.**
**Phones: 5722210 (6 lines), 5739508**
**MADRAS OFFICE - Phone: 31553**
**HYDERABAD OFFICE - Phone: 227233**


"సరే. చూదాం. దేని కోసమయ్యా నువ్వు అప్లికేషను పెట్టేంది?"

"పాన్ షాపుకి సార్"

"ఆహా ఎంత కావాలి లోను?"

"అయిదు వేలు సార్"

ఇంటర్వ్యూ మొదలయింది. పాన్ షాపు ఎక్కడ పెడతాడు? పర్మిషన్లూ, లైసెన్సులూ వచ్చాయా? రోజూ ఎంత అమ్ముతాడు? ఎంత మిగుల్తుంది? అతని నెల ఖర్చెంత? బ్యాంకు వాయిదా ఎంత? హామీ ఎవరిస్తారు? ఎంత అనుభవం వుంది?

ప్రశ్నల వర్షం కురిపించాడు. ఆ ధాటికి తట్టుకోలేక వచ్చినవాడు చెమట్లు తుడుచుకుంటూ వెళ్ళిపోయాడు.

గర్వంగా నవ్వుకుంటూ ఒక సిగరెట్ వెలిగించాడు. ఇంతలో పై ఆఫీసు నించి ఫోన్. మాటల్లోనే...

"ఇవాళ లోన్స్‌కి ఇంటర్వ్యూలున్నాయి సార్"

"ఆహా ఎన్ని వొచ్చాయి అప్లికేషన్లు?"

"వంద పైనే"

"ఎన్ని ఇస్తున్నారు?"

"ఏది సార్! ఇంకా ఇంటర్వ్యూలు చెయ్యలేదుగా"

"భూషణం ఇంకా మీకు చెప్పవలసి రావడం దురదృష్టం. మనం ఎన్ని లోన్లు ఇవ్వాలో అన్నది ముందుగానే నిర్ణయించుకుని అప్పుడు మనం ముందుకి వెళ్ళాలి. టార్గెట్ అప్రోచ్."

"—ఇందులో చాలామంది మంచి వాళ్ళుండొచ్చు సార్."

"ఉండొచ్చండీ. కానీ అందరికీ మనం ఇవ్వలేం కదా. మన టార్గెటెంత?"

"ఇరవయ్యండీ"

"చూడండి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇరవై దాటనివ్వకండి."

"కానీ హెడ్డాఫీసు సర్క్యులర్‌లో..."

"వుంటాయండీ. లక్ష వుంటాయి. కాయితాలు మీదా, న్యూస్ పేపర్లలోనూ. అసలే చిన్న లోన్లు రికవరీ లేదు. ఇవాలిస్తే వాడు రేపెక్కడుంటాడో తెలీదు. రిక్షాలూ, పాన్ షాపులూ, కిరాణా షాపులూ, మంగలి షాపులూ ఏవీ వుండవు. అన్నట్టు మీ రికవరీ పర్సెంటేజీ ఎంత?"

"పదిహేనండీ"

"చూశారా. వెరీ పూర్! మీరు తెలుసుకోవాలండీ. మీకూ అధికారాలున్నాయి. వాట్నే వుపయోగించడం తెల్సుకోవాలి" అని ఫోను పెట్టేశాడు.

అప్పుడు గుర్తుకొచ్చింది భూషణానికి. అవును తనకీ అధికారాలున్నాయి. లోన్లు ఇవ్వడానికీ, లేదని చెప్పడానికీ కూడా. వాటిని తను వాడుకోవాలి. కరెక్ట్.

అతను చేరిన కొత్తల్లో తన పై వాళ్ళు చెప్పే మాట గుర్తొచ్చింది.

"అందరం కష్టపడి పని చెయ్యాలి. సంస్థ బాగుపడితేనే మనమూ బాగుపడేది."

"సంస్థ మనకి తల్లిలాంటిది. దానికి మనం ద్రోహం చెయ్యకూడదు"

పై అధికార్లెవరొచ్చినా ఇవే మాటలు తిరగేసి మరగేసి చెప్పేవారు. అతను వాటిని మనస్ఫూర్తిగా నమ్మాడు. కష్టపడే పని చేశాడు. యూనియన్ వాళ్ళెంత చెప్పినా రాత్రి వరకూ పని చేశాడు. అందుకు అందరూ తనకిచ్చిన బిరుదు "ఎలకల దొర!"

నిజమే. తన ఇంట్లో ఎలకల్ని తనుపేటాడి, వెంటాడి చంపుకున్నాడు. బోన్లు పెట్టిపట్టుకున్నాడు. మందు పెట్టి చంపేడు. 'అయితే వీళ్ళకేంటంట. రాస్కెల్స్' అనుకున్నాడు.

ఇంటర్వ్యూల్లో భూషణం విజృంభించేడు. లోన్లకి అప్లికేషను పెట్టుకున్నవాళ్ళని చీల్చి చెండాడాడు. అనుభవం, ఎకనమిక్సు, వయబిలిటీ, కాస్ట్ ఆఫ్ కాపిటల్ అంటూ చెలరేగిపోయాడు. తన చదువూ, తెలివీ, శ్రమా, ప్రయాస అన్నీ ప్రయోగించేడు. అన్నిటికీ తట్టుకున్న వాళ్ళు పదిమందైనా మిగల్లేదు.

ఈ ఆనందంలో వుండగా, 'వాడెవడు? ఆ గిరజాల జుట్టు వాడు, వెధవ, వాడెంత మాటన్నాడు?'

"ఏం సార్! మాలాంటి వాళ్ళనిలా చీల్చి చెండాడడానికేనా మీకు అధికారాలు? రూల్సు మాకేనా? అందరికీనా?" అని.

ఏవో సంఘాలంటూ తిరుగుతాట్ట వాడు. భూషణం ఆవేశం పెరిగిపోయింది. మాటా మాటా పెరిగితే నలుగురూ వొచ్చి సర్ది చెప్పి వాణ్ణవతలికి తోసేశారు.

మొత్తానికి - ఏమైతేనేం - పది మందిని మాత్రం సెలక్టు చేశాడు.

'అవును మరి. ఇలా అందరికీ లోన్లు ఇచ్చుకుంటూ పోతే సంస్థ ఏం కావాలి? తన కున్న అధికారం ఎందుకు? సంస్థని రక్షించడానికే గదా! అసలే. రికవరీ లేకపోవడం చేత సంస్థ పరిస్థితి బాగు లేదని, లోన్లు జాగ్రత్తగా ఇవ్వాలని మొన్ననే జీవో వొచ్చింది...'

'ఇంత జాగ్రత్తగా, తెలివిగా వుంటాను కనకనే నన్ను మేనేజర్ని చేసింది. నాకీ అధికారాలిచ్చింది.

అసలు నేను చిన్నప్పట్నించి ఇంతే' అనుకుంటుంటే అతనికి బాల్యం గుర్తొచ్చింది.

హైస్కూల్లోనూ, కాలేజీల్లోనూ అతను టెక్స్టు బుక్సు శ్రద్ధగా చదివి క్లాసులు శ్రద్ధగా వింటుంటే కొందరు అతన్ని ఎగతాళి చేసేవారు. 'పుడతల పట్టేవాయాం' అని. వాళ్ళల్లో కొందరు టెస్టు పేపర్సు కొని ముఖ్యమైన ప్రశ్నలు కంఠతా పెట్టేవాళ్ళు. కొందరు పాకెట్ గైడ్లు కొని చింపుకుపోయేవాళ్ళు. అతన్ని చూసి 'ఇలా పుడతల్ని ఎంతకని చేటాడతావోయ్. వెర్రోడా' అనే వాళ్ళు. 'వెధవలు! ఇప్పుడు

నేనే స్థితిలో వున్నానో చూస్తే, నా అధికారాలు చూస్తే, చస్తారు గుండాగి పందికొక్కు వెధవలు' అనుకున్నాడు.

"ఏమండీ. ఇంట్లో పందికొక్కు చేరిందండీ. బియ్యం, సరుకులూ గుల్ల చేసేస్తోంది. గోడలన్నీ కన్నాలు పెట్టేస్తోంది" అంది సాధ్వీ భార్యామణి.

అతను దాన్ని చంపుదామని చూశాడు. వేటాడ బోతే అది గుర్రుగా చూసింది. దున్నపోతులా బలిసి వుంది. 'రా, నీ సంగతి చూస్తా' అని నిక్కి నిలబడింది చంపుదామంటే కాళ్లూ చేతులూ వణికాయి, ఎక్కడ మీద పడి కరుస్తుందో అని!

"అయ్యో అంత భయపడ్తారేమిటండీ" అని భార్యామణి అంటే -

"చూడవోయ్ అది ఎంతుందో. దీన్ని చంపడం మన వల్ల కాదులే. మరోసారి చూద్దాం" అని బాత్రూంలో దూరిపోయాడు.

ఈ ఆలోచనల్లో వుండగానే ఫోను మోగింది. హెడ్డాఫీసు నుంచి.

"చూడు భూషణం. ఆ వూర్లో రెడ్డి గారుంటారు. ఆయనకి ఏవో లోన్లు కావాల్ట. నువ్వు వెంటనే వాళ్ళింటికెళ్ళి పేపర్ల మీద సంతకాలు తీసుకుని ఈ రోజే పాస్టు చెయ్యి మాకు."

"అలాగే సార్. ఎంత కావాల్ట సార్?"

"ఏమో తెలీదు. బహుశః ఒకటి రెండు కోట్లుండొచ్చు. చూడు. ఒకవేళ వాళ్ల మనిషి వొస్తే సరే. లేదంటే నువ్వే వాళ్ళింటికెళ్ళి ఆ పేపర్లు తీసుకుని పంపించు."

"కానీ వందుప్పు లేనిదే ..."

"నాన్సెన్స్. అదంతా నీ కెందుకోయ్. చెప్పింది చెయ్యి. చూడు. ఒకవేళ ఆయన లేకపోతే ఎవరిదో ఒకరిది సంతకం తీసుకుని కాయితాలు మాత్రం ఇవాళే పంపెయ్యి."

"కానీ సార్. మేనేజర్ని నాకొక మాట..."

"చూడు. నేన్నీపై అధికారిని. తెలుసా? నేనే జరుగా వుండాలి గదా నువ్వు? చెప్పింది చెయ్యి" అని ఫోను పెట్టేశాడు.

పట్టిన చెమట్లు తుడుచుకుని కాస్త టీ తాగుతుండగా వచ్చాడు "హలో సార్" అంటూ ఇద్దరు క్లీవ్.

"హలో. హలో రండి. కూచోండి. ఇగో మార్యం. ఇంకో చాయ్."

"ఆ ఏమైంది సార్ మా లోను? ఎప్పుడిస్తున్నారు?"

"ఓ అదా! అసలు మిమ్మల్ని నిన్ననే రమ్మన్నాను గదా"

"ఆ ఎక్కడ సార్. ఏవో పన్లు. ఇప్పటికి తీరికైంది."

"అదీ. మీ కాయితాలు చూసేనండి. కానీ ఆ యిండస్ట్రీ అదీ అంత బావున్నట్టు లేదు. చూడండి ఇక్కడ..." అని ఏవేవో లెక్కలు ఒక అరగంట చెప్పేడు.

"సార్. మీకు కాయితాలిచ్చింది నమిలి మింగెయ్యడానిక్కాదు. ఏదో ఇవ్వాలి కాబట్టి ఇచ్చాం. వాటిదంటే ఎక్కడ ఏ అంకెనేసి ఇవ్వాలో చెప్పండి. వేయించి పట్టుకొస్తాం. అంతేకానీ ..."

'వడ్డించే వాడు మనవాడైతే కడబంతిలో వున్నా ఫర్వాలేదు' అని సామెత. అలాగే, 'లోన్ ఇచ్చే అధికారి మన వాడైతే బ్యాంకి రూల్సెలా వున్నా ఫర్వాలేదు' అనొచ్చేమో! చిన్న చిన్న లోన్లకి పెద్ద పెద్ద రూల్సు అడ్డు పడడమూ పెద్ద పెద్ద లోన్లకి రూల్సు తలవంచి తప్పుకోవడమూ చూస్తున్నదే. ఎలుకల్ని వేటాడి చంపెయ్యొచ్చు. బలిసిన పంది కొక్కు మీద చెయ్యి చేసుకోవాలంటే భయం! అవకాశాలన్నీ బలవంతులనే అయినప్పుడు, బ్యాంకులను జాతీయం చేసినా బలహీనులు బాగుపడే అవకాశం వుంటుందా?

"అది కాదండీ. అసలు ఇది అంత బావున్నట్టు లేదు"

"సరే సార్. ఏదో పదేళ్ల నించి మీతో వున్నాం అని వచ్చాం. మానీ, మాకు తెలిసిన వాళ్లనీ మీ దగ్గర ఎంత డబ్బుందో మీకూ తెల్సు. మీరు యిలా వుంటే దానిదేం వుంది. ఊళ్లో ఇంకా బాంకులున్నాయి. పది లక్షలు పుట్టకపోదు" అనే సరికి భూషణం ఒంట్లో నెత్తురుచిక్కింది.

'అమ్మో. ఇలాంటి క్లైంట్లు పోతే ఏమైనా వుందా! అతను వూ అంటే లక్షల రూపాయలు డిపాజిట్లు ఎగిరిపోతాయి. పై నుంచి వుత్తరాలు, టెలిగ్రాంలు, ఫోన్లు. 'ఎందుకు పడిపోయింది బిజినెస్. ఎక్స్ప్లెయిన్' అని మరుక్షణం నన్ను కాలర్‌లోంచి పిసికేస్తారు. పైగా పర్సనల్ డిపార్టుమెంటుకి నేను పుస్తకాలు లెక్క పెట్టమంటారు' అనుకుని ఆ వూహకే వణికిపోయాడు అధికారి భూషణం. అందుకే —

"అబ్బే. అలాక్కాదండీ. మీరు కూచోండి ముందు. అంత కోపం అయితే ఎలా"

"కోపం కాకపోతే ఏంటండీ. ఏదో మీ సొంత సొమ్మిచ్చినట్టు ..."

"అబ్బా! మీరు కూచోండి. సిగరెట్ కాల్చండి. నేను చేసేది మా రూల్సు ప్రకారం అంతేలు. అవి చేయించుకు రండి. మీ ఆడిటర్‌కి అన్నీ తెలుసు. సరేనా."

"అలాగన్నారు. బాగుంది" అని అతను లేచేడు.

'బతికాంరా నాయనా' అని బాత్రూంలోకి వెళ్లబోతుండగా ప్యూనొచ్చి చెప్పేడు.

"సార్. స్కీం లోను వాళ్లంట. ఇందాక రాలేకపోయార్ట. పక్క వూరి నుంచి బస్సు లేటయిందంట. మాట్లాడాలంటున్నారు."

"నథింగ్ డూయింగ్. వాళ్లని పన్నెండు గంటల లోపుల్లో రమ్మన్నాం. రాలేదు. ఇప్పుడు ఒంటి గంటైంది కుదర్దు. వాళ్ళ అప్లికేషన్లు వెనక్కి పంపించేశాం అని చెప్పు. టైంకి రాకపోతే ఎలా? నాకు వేరే పని లేదా? పొమ్మని చెప్పు. కుదర్దు" అని లేచిపోయాడు. వచ్చేసరికి సీటుకెదురుగా ఎవరో కూచుని సిగరెట్ కాలుస్తున్నాడు. చూడ్డానికే భయంకరంగా వున్నాడు.

"ఎవరండీ మీరు? ఏం కావాలి?"

"నేను ఫలానా పార్టీ యువజన నాయకుణ్ణండీ. ఎమ్మెల్యేగారూ, మంత్రిగారూ మా వాళ్లే"

"ఆహా. అయితే ఏంటి?"

"ఇందాకా లోన్ల కోసం వొచ్చిన వాళ్లల్లో ఓ పది మంది మన వాళ్ళున్నారు. మీరువాళ్లని ఏవేవో ప్రశ్నలేసి బెదరగొట్టేశార్ట. ఏదో మీరు చూసీ చూడనట్టు పోవాలి. బీద జనం కదా!"

"అవునండీ. బీద జనానికి సాయం చెయ్యడానికే మాకు అధికారాలిచ్చింది. అయితే మాత్రం రూల్సు అవీ ..."

"సార్. మేం లోన్లిప్పిస్తాం అని వాళ్లకి మాటిచ్చాం. మీరిప్పుడియ్యలేదనుకోండి. ఒక వెయ్యి మంది మీ ఆఫీసు ముందు ధర్నా చేస్తారు. ఓ వంద మంది పైకి రాస్తారు. ఇక..."

అర్థమైంది. భూషణానికి! వీళ్లే కాదంటే వీడు ఎమ్మెల్యేకీ, వాడు మంత్రికీ, మంత్రి పై వాళ్లకీ ... వాళ్లు మళ్లీ నాకు ఫోన్లు. వీడు తన జాగీరు లాగ వాళ్లకి మాటిచ్చేడు. వీడే వాళ్లకి డబ్బులిస్తున్నట్టు, వాడికి ఓట్లు కావాలి. కాదంటే రొష్టు. ఎందుకొచ్చిన న్యూసెన్సు' అనుకున్నాడు.

"సరే మరి వాళ్లంతా ఆ బిజినెస్సులు క్రమంగా

కళాకారుడు బానిసలాగా ప్రకృతిని కాపీ చేయడు. ప్రకృతిని మార్చి నూతన రూపాలను సృష్టిస్తాడు. అవి వాస్తవికంగా తయారవుతాయి.

— ఇల్యా ఎ్రహెన్ బర్గ్

సేకరణ: తవుటు నాగభూషణం

నడుపుతారా? డబ్బులు సరిగ్గా కట్టాలి"

"అదంతా మీకెందుకు సార్. నేను మాను కుంటాగా"

"మీరు మానుకుంటారా? అసలా మనసు ఉన్నారా?"

"అబ్బా. ఏంటి సార్ మీ చాదస్తం. ఏదో నడిపించాలి. మీ దగ్గర అధికారం వుంది."

"అదిగో ఆ మాటే..."

"సర్లెండి. అన్నీ రెడీ చెయ్యండి. రేపు తీసుకొస్తా మా వాళ్లని ..." అని వెళ్ళిపోయాడు.

'అబ్బబ్బా. ఏం వుద్యోగంరా నాయనా' అని కొత్త రిలాక్సయ్యేసరికి "సార్. స్టేట్‌మెంటు" అని పట్టు కొచ్చాడు క్లర్కు.

"చూపొండి" అని చూస్తే అది రికవరీ స్టేట్ మెంటు. మొత్తం బ్యాంకులో ముప్పై లక్షలు బాకీలు వున్నాయి.

"అయ్యబాబోయ్. ఇదేంటండీ ఇంతుంది. అసలు ఎవరెవరు ఎంత బాకీ వున్నారు. చెప్పండి."

"ఇదిగో. ఈ మూడూ పెద్ద ఎకౌంట్లండీ. ఒక్కొక్క దాన్లోనూ ఏడేసి లక్షలు పైనుంది బాకీ. మూడింట్లోనూ కలిపి పాతిక లక్షలు. మిగతా చిన్న లోన్లు మూడువందల అరవై రెండింట్లోనూ కలిపి అయిదు లక్షలు."

"అయ్యబాబోయ్. వీళ్లని మనమేం చెయ్యలేమా? అసలు మీరేం చేస్తున్నారు?"

"ఈ మూడు ఖాతాల్నీ ఏం చెయ్యడానికి మనకి అధికారం లేదు. పైకి రాశాం. ఇంకా ఏం జవాబూ రాలేదు."

"సరే. మిగతావి?"

"మిగతా అన్నిటికీ నోటీసులిచ్చాం. జప్తులు చేస్తున్నాం. ఆస్తులు వస్తువులు పట్టుకుంటున్నాం. అవసరం అయిన చోట క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టుకి కూడా ప్రయత్నిస్తున్నాం."

ఇలా మాట్లాడ్తూ వుండగానే ఫోను.

"హలో! మీకు రెడ్డిగారు తెలుసు కదూ!"

రెడ్డిగారు తెలీక పోవడమా? ఆయన పెద్ద కంట్రాక్టరు. భారీ వంతెనలు, ప్రాజెక్టులు కడతాడు. ఆయనకి సిమెంటు ఫాక్టరీ వుంది. సిగరెట్ల ఫాక్టరీలో షేర్లున్నాయి. ఎరువుల ఫ్యాక్టరీ వుంది. పురుగు మందులు తయారుచేస్తాడు. సినిమాలు తీస్తాడు. నాటకాలకి నాటికి - ఆయనకి నచ్చితే - డబ్బిస్తాడు.

"ఎంత మాట, చెప్పండి"

"మీకు హెడ్డాఫీసు నించి ఫోనొచ్చింది గదా!"

"అవునవును" ఇప్పుడు గుర్తొచ్చింది.

"మరి మీరింకా ఫోన్ చెయ్యలేదేం సార్. అయ్య గారు అరగంట నించి మీ కోసం వెయిట్ చేస్తు న్నారు."

"ఆ. ఏదో పని ఒత్తిడిలో పడి..."

"సరే. ఆ సంతకాలేవో తీసుకోండి కాయితాలు తీసుకురండి. ఆ అధికారం మాకు లేదు గదుసార్. మీదే"

"అవునవును సంతకాలు తీసుకునే అధికారం నాదే" పరధ్యానంగా అనేశాడు.

"సరిసరి. వెంటనే రండి. మళ్లీ అయ్యగారు బయటికెళ్తారు."

"వస్తున్నా. ఇప్పుడే వస్తున్నా"

ఫోను పెట్టేసి బయటికెళ్లబోతుండగా - మాని -

"ఇంక మీరెళ్లండి" అని క్లర్కుకి చెపితే

"స్టేట్‌మెంట్ మీద సంతకం పెట్టాలి కద సార్. రేప్పొద్దున్న ఏదైనా బాధ్యత ... అయ్యేమీ ఆ అధి కారం మీదే"

"బాధ్యత అనే అనండి. మళ్లీ ముసుగులెందుకు?" అంటూ సంతకం బరికేసి విసురుగా కాబిన్ తలుపు తీసి బయటికొచ్చి ధన్‌మని తలుపులు మూసి బయల్దేరుతూ అనుకున్నాడు భూషణం -

'ఛీ. పుడతం పట్టే నాయాల'

